epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 118 | మంగళవారం | 24.09.2024




# పేదల సంక్షేమమే లక్ష్యం

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హనుమకొండ, మన చౌరాస్తా :** నిరుపేదల సంక్షేమం. అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ పట్టణంలోని ఎల్బీ నగర్ క్రిస్టల్ గార్డెన్స్‌లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్ధిదారులకు రూ. 3.97 కోట్ల సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుండి డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులను ప్రతి కుటుంబానికి అందించనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, 104, 108 వాహనాల ద్వారా లక్షల మంది ప్రాణాలను రక్షించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ పై ప్రత్యేక దృష్టి సారించి హైదరాబాద్కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయుటకు బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని అన్నారు. 2050 వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తున్నామని, ఫార్మా సిటి, ఐటి సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. వరంగల్ నగరం ఇన్నర్ రింగ్ రోడ్డు మరియు ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతున్నామని, వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.కోటి మంది మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నది. అందులో భాగంగా వరంగల్ నగరంలో కూడా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని, స్వేచ్ఛ కు ప్రాధాన్యత ఇస్తూ, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రెండు పడకల గదుల ఇళ్లను కూడా అర్హులకు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు నాగేశ్వరరావు, ఇక్బాల్, కార్పొరేటర్లు,కార్పొరేటర్లు మహమ్మద్ ఫుర్ఖాన్, గుండు చందన పూర్ణచందర్, చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్, సురేష్ జోషి ముష్కమల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ, సోమిశెట్టి ప్రవీణ్, బాల్నే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వర్సిటీకి సోమనాథుడి పేరు పెట్టాలి 3



## నన్ను చంపేందుకు కుట్ర చేస్తుండు 3

- కొమ్మూరిపై కంచె ఫిర్యాదు



## అధికారులు సమన్వయంతో పనిచేయాలి 2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా




## యూట్యూబ్‌కు బ్రాండ్ కాస్టింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి 2

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

General News



# ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

## ■ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ , మన చౌరాస్తా :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి (130) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శివునిపల్లి గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన బొమ్మగల్ల రవి రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించుట గురించి దరఖాస్తు చేసుకున్నారు. తొర్రూరు గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన రేగుల సోమయ్య రెవెన్యూ శాఖకు సంబంధించి మస్కూరి వాటాబంది యిస్సాల గురించి దరఖాస్తు చేశారు. రామచంద్రపురం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన తోకల అశోక్ కోలుకొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 241, 221 కోర్టులో ఉన్నందున ఆ భూమి సర్వే చేయుట తిరస్కరించుట గురించి ఆర్జీ ద్వారా కోరారు. జనగామ మండలం, సాయినగర్ కు చెందిన ఈర్ల కవిత, ఒంటరి మహిళా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య శ్రీ ఇప్పించుట కొరకు వినతిపత్రం సమర్పించింది. జనగామ 2వ వార్డులోని నివాసితులు ఆదర్శ్, హరికృష్ణ, తమ వార్డు నందు మురుగు కాలువ నిర్మాణం, అసంపూర్ణ రోడ్డు గురించి దరఖాస్తును సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని, ఎస్ఎస్ఆర్ లోని ఫార్మ్ 6, 7, 8 త్వరితగతిన పరిష్కరించాలని, సీఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణి అర్జీలను పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, సిపిఓ ఎల్. శ్రీనివాస్, డిఈఓ రాము, డిఎఓ రామారావు నాయక్, డిపిఓ స్వరూప, ఇంఛార్జి కలెక్టరేట్ ఏఓ మన్సూరి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

**జనగామ , మన చౌరాస్తా :** అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులందరూ ఫీల్డ్ లెవెల్ సందర్శన తప్పనిసరిగా చేయాలని, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, తదితరాలను పర్యవేక్షించాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ఫీల్డ్ విజిట్ నివేదికను ప్రతి నెల 5వ తేది వరకు సీపీఓ ద్వారా సమర్పించాలని సూచించారు. గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను రెవెన్యూ, పోలీసు, జిల్లా అధికారులు, సిబ్బంది, అందరికీ అభినందనలు తెలిపారు. ఇదే సమన్వయంతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ వెంకన్న, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్డీఓ వసంత, సీపీఓ ఎల్. శ్రీనివాస్, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల అవగాహన సదస్సు

**జనగామ, మన చౌరాస్తా :** బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ చేంజ్ ఆవరణలో సోమవారం వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయి) సీఏజీ మెంబర్ శోభారాణి, ఏజీఎం దయాకర్ ఖ్య అతిథిగా హాజయ్యారు. సబ్ డివిజనల్ ఇంజనీర్ చంద్రగిరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో వినియోగదారులకు మొబైల్ రేడియేషన్, సైబర్ నేరాలు, నకిలీ మోసపూరిత కాల్స్, సందేశాలపై అవగాహనతో పాటు బీఎస్ఎన్ఎల్ 4G ఆధునీకరణ ప్రాజెక్టు, కొత్త ఓఎల్టీలు, బీఎస్ఎన్ఎల్ మొబైల్, బ్రాడ్ బ్యాండ్ సేవాలపై పలు అంశాలను వివరించారు. కార్యక్రమం లో ఎస్డీఈలు రాంప్రసాద్, శ్రీహరి, జేఈ ప్రవీణ్, ఎలెందర్, రామచందర్, నరేష్ తెలిపారు.






# యూట్యూబ్స్‌కు బ్రాండ్ కాస్టింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## ■ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**హైదరాబాద్ , జ్వాల :** యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సోమవారం హోటల్ టూరిజం ప్లాజా లో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు,యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ , బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్ సైట్లకు కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్కయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పుదోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఎలాంటి చట్టబద్దత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సిపిఆర్ఓ అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ నాయకులు విరహత్ అలీ, సోమయ్య, పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, సమావేశంలో పాల్గొన్నారు.

# జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

**చేర్యాల, మన చౌరాస్తా :** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసి, వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని కోరుతూ సోమవారం రాత్రి చేర్యాల పాత బస్టాండ్ జగన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు ఉదయ్ ప్రకాశ్, అయిత సంపత్, ఉప్పల నాగరాజు, శ్రీనివాస్, ఉప్పల ప్రవీణ్, పెద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Local News



# నన్ను చంపేందుకు కుట్ర చేస్తుండు

## డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరిపై కంచె రాములు ఫిర్యాదు

జనగామ, మన చౌరాస్తా : కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్రెడ్డి తతను చంపేందుకు కుట్ర చేస్తున్నాడని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. తాము పార్టీలో 30 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్నామని, న్యాయపరంగా సీనియర్ నాయకులకు దక్కాల్సిన పదవులను కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై ఇటీవల తాను, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ హైకమాండ్ ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దీనిని మనసులో పెట్టుకుని తమను భయబ్రాంతులకు గురి చేయడమే కాకుండా.. ఇటీవల సీనియర్ ఎర్రమల్ల సుధాకర్ కారును పెట్రోల్ పోసి తగులబెట్టించారని ఆరోపించారు. తనను ఇసుక లారీతో యాక్సిడెంట్ రూపంలో హతమార్చడానికి ప్రతాప్‌రెడ్డి తన అనుచరుడు రాహుల శ్రీనివాస్‌రెడ్డికి రూ.25 లక్షలు ముట్టజెప్పాడని వాపోయారు. ఈ విషయాన్ని శ్రీనివాస్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ నాయకుల ఎదుట ఒప్పుకున్నాడని వివరించారు. ఇందుకు సంబం ధించిన వీడియో రికార్డులు కూడా ఉన్నాయని డీసీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

### కంచె ఆరోపణలు అవాస్తవం

**– డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి**

మాజీ మున్సిపల్ చైర్మన్ కంచె రాములు తనపై చేసిన ఆరోపణలు వాస్తవంలేదని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంచె రాములు కావాలని కుట్రపూరితంగా కొందరితో కలిసి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. వారు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. దీనిపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను కోరారు.

# తెలుగు యూనివర్సిటీకి సోమనాథుడి పేరు పెట్టాలి

పాలకుర్తి మన చౌరాస్తా: తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి తహసీల్దార్ కు విజ్ఞాపన అందచేసింది. సిఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని పున: సమీక్షించాలని ప్రభుత్వానికి నివేదించింది. సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డా. రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డా. మార్గం లక్ష్మీనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు, సేవ్ పాలకుర్తి ఫోరం ప్రధాన కార్యదర్శి దుంపల సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమ రంగయ్య, ఎడవెల్లి వెంకన్న, బజ్జూరి శ్యామ్ ప్రసాద్, కేర్ల కరుణాకర్, భూక్యా వెంకన్న తదితరులు విజ్ఞాపన అందించిన వారిలో ఉన్నారు. సాహిత్యాభిమానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి



తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపునిచ్చింది. ఈ విజ్ఞాపన వెంట సిఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రివర్గ సభ్యులకు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్యదర్శికి, ఆయా శాఖల కార్యదర్శులకు పంపిన విజ్ఞప్తులతో పాటు, వివిధ సాహిత్యకారులు, చరిత్రకారులు, ప్రముఖులు రాసిన వ్యాసాల ప్రతులు, పీఠం హైదరాబాద్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖులు చేసిన తీర్మానాలు, వచ్చిన వార్తల క్లిప్పింగులు జత చేశారు.



# సివిల్ ఎస్సైకి ఘన సన్మానం

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన పల్లె వసంతసత్యనారాయణ గౌడ్ కుమారుడు పల్లె పవన్ గౌడ్ సివిల్ ఎస్సైగా విధుల్లో చేరనున్న సందర్భంగా... గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. గ్రామం నుంచి మొదటి సారిగా ఎస్సై పోస్టుకు ఎంపిక కావడం గొప్ప విషయం అని పవన్‌ను అభినందించారు. గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కుల పెద్దలు చట్ల యాదగిరి, యాకయ్య, సట్ల రాములు, పల్లె లక్ష్మీనారాయణ, పల్లె రవీందర్, మందపురం ఎల్ల గౌడ్, పల్లె నరేందర్, పొగాకు సోమయ్య, చట్ల సురేశ్, అయ్యప్ప శ్రీను, కుమార స్వామి, గంగపురం యాదగిరి, కులస్తులు పాల్గొన్నారు.



# చెస్ విజేత విద్యాధన్

**వరంగల్, మన చౌరాస్తా :** నగరంలోని కన్నా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 15 పోటీలలో మాస్టర్ జీ పాఠశాల విద్యార్థి గుర్రపు విద్యాధన్ గౌడ్ ఛాంపియన్ షిప్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు ఈ పోటీలకు సుమారు వంద మంది హాజరుకాగా 5 రౌండ్లు జరిగిన పోటీల్లో ప్రత్యర్థులపై పైచేయి సాదిస్తూ ఆ విద్యార్థి ఛాంపియన్‌షిప్ సాధించాడు. ఈ సందర్భంగా చెస్ అకాడమీ డైరెక్టర్ కన్నా విద్యార్థిని సత్కరిస్తూ గొప్ప భవిష్యత్తు ఉందన్నారు. ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.



# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ డిమాండ్ చేశారు. సోమవారం రోజున చేర్యాల పట్టణంలో బ్లాక్ డే సందర్భంగా నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అంగడి బజార్ వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం శోభ మాట్లాడుతూ..కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహిస్తున్నామని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ప్రభుత్వ రంగ సంస్థలు ను ప్రైవేటుకరణ చేయకుండా ఆపాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ చేర్యాల పట్టణ కన్వీనర్ రాళ్లబండి భాస్కర్,మున్సిపల్ వర్కర్స్ కనుకవ్వా,భాగ్య,యాదగిరి, మహేందర్, శేఖర్,అనిల్ రాజు,నాగరాజు, భిక్షపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ నమస్కారం

## తెలుగులో మాట్లాడిన జాన్వీ పాప

మన చౌరాస్తా, సినిమా : బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వికపూర్ టాలీవుడ్ లోకి గ్రాండ్ గా ఎంట్రీ ఇవ్వనుంది. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న దేవర సినిమాతో ఆమె టాలీవుడ్‌లోకి అడుగు పెడుతోంది. దేవర సినిమా సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో చాలా మంది స్టార్ కాస్ట్ నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. అలాగే టాలీవుడ్‌కు చెందిన చాలా మంది నటిస్తున్నారు. ఇక ఈ సినిమా రిలీజ్ దగ్గర పడటంతో ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ కూడా జెట్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే దేశంలోని పలు నగరాల్లో దేవర మూవీ టీమ్ ప్రమోషన్స్ నిర్వహించింది. నిన్న ( ఆదివారం) హైదరాబాద్ లో దేవర మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ ను ఏర్పాటు చేశారు మేకర్స్. అయితే ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తారక్ అభిమానులు భారీగా తరలి వచ్చారు. భారీగా అభిమానులు రావడంతో అక్కడున్న సెక్యూరిటీ వారిని ఆపే ప్రయత్నం చేశారు. అభిమానులు తిరగబడ్డారు. దాంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఫలితంగా దేవర మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను క్యాన్సిల్ చేశారు. దేవర మూవీ ప్రీ రిలీజ్ ఈ వెంత్ క్యాన్సిల్ అవ్వడంతో ఎన్టీఆర్ ఓ ఎమోషనల్ వీడియోను విడుదల చేశారు. మీకంటే నేనే ఎక్కువ బాధపడుతున్నాను. మిమ్మల్ని కలవాలని, సినిమా గురించి మీకు వివరించాలని అనుకున్నా కానీ సెక్యూరిటీ రీజన్స్ వల్ల ఈవెంట్ క్యాన్సిల్ అయ్యిందని ఎన్టీఆర్ వీడియోలో తెలిపారు. ఆలాగే జాన్వికపూర్ కూడా ఓ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియోలో జాన్వీ ముద్దుముద్దగా తెలుగులో మాట్లాడి ఆకట్టుకుంది. అందరికీ నమస్కారం. నన్ను స్వాగతించి ఇంతగా ఆదరిస్తున్నందుకు, నాపై ఇంత ప్రేమను కురిపిస్తున్నాడు తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. నన్ను జానూ పాప అని పిలుస్తున్న ఎన్టీఆర్ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని చెప్పకొచ్చింది. అలాగే నేను ఈ మాటలు స్వయంగా మీతో చెబుదామనుకున్నాను. కానీ ఈ సారికి అలా కుదరలేదు. మిమ్మల్నందరినీ త్వరలోనే కలుస్తాననుకుంటున్న. ప్రస్తుతానికి ఇది నా నుంచి మీకు ఈ చిన్న మెసేజ్ అంటూ ఓ వీడియోను రిలీజ్ చేసింది జాన్వీ. ఈ వీడియో ఇప్పుడు వైరల్ అవుతుంది.

